WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న 'ప్రజాజ్యోతి' జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వ్యక్తి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
వరంగల్
శనివారం 12 అక్టోబర్ 2024
పేజీలు :8
హన్మకొండ-భూపాలపల్లి-ములుగు-మహబూబాబాద్-జనగాం



# నష్టం కొండంత.. పరిహారం గోరంత

## సీఎం హామీ ఇచ్చినా.. సాయం అందలే !

## వరద బాధితులకు సర్కారు మొండిచేయి

## 40 రోజులుగా రైతులు, బాధితులు ఎదురుచూపులు

**మహబూబాబాద్**

అతి భారీ వర్షాలతో మానుకోట కకావికలమై వరద ధాటికి కూడు, గూడు, గొడ్డూగోద తుడిచిపెట్టుకుపోయాయి. ఊరేదో, ఏరేదో గుర్తుపట్టలేని విధంగా పెను బీభత్సం సృష్టించడంతో ఇల్లు, పంట పొలాలు కోల్పోయి రైతులు, ప్రజలు పడిన ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో 52 సెం.మీ వర్షపాతం కురిసి మానుకోట జిల్లా అల్లకల్లోలమైనప్పటికీ కాంగ్రెస్ సర్కారు మాత్రం పరిహారం విషయంలో బాధితులకు మొండిచేయి చూపింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించి ఆదుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ కొందరికే నష్టపరిహారం అందించడంపై బాధితుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్‌కు మాట తప్పడం అలవాటుగా మారిందని.. రైతు రుణమాఫీ.. రైతుభరోసా ఇలా పథకం ఏదైనా తప్పించుకోవడమే పనిగా పెట్టుకుందని 'కొండంత నష్టం జరిగితే గోరంత సాయం' చేసిందంటూ పరిహారం కోసం ఎదురుచూస్తున్న రైతులు, ప్రజలు మండిపడుతున్నారు.

ఆగస్టులో కురిసిన అతి భారీ వర్షాలు, వరదలతో రాష్ట్రంలోనే మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో ఎక్కువ నష్టం వాటిల్లింది. మహబూబాబాద్ జిల్లా ఆకేరు వాగు విలయతాండవం చేయడంతో వాగు చుట్టూ తండాలు, -మిగతా2లో

## చెరువులో నిర్మాణం..

# అధికారుల అలసత్వం...

## హద్దులు చూడకుండా అనుమతులు..

## అధికారుల చేతివాటం అంటూ ఆరోపణలు..

**ఆత్మకూరు, అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి):**

అనుమతి ఇచ్చుడు వారి వంతే.. నోటీసులు ఇచ్చి నిర్మాణం నిలిపి వేయటం వారి వంతే.. చెరువులో నిర్మాణం జరుగుతున్నా అధికారులు చూసి చూడనట్లు -మిగతా2లో



## ఇంటికి పోవుడెట్ల.. ?

## పండుగ పూట ప్రయాణికుల అవస్థలు

## స్పెషల్ బస్సులపై ఆర్టీసీ బాదుడు

## ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు

# బస్సుల్లేవ్..



**హనుమకొండ**

పండుగ పూట సొంతూళ్లకు వెళ్దామని బస్టాండ్‌కు వస్తే బస్సుల్లేక.. వచ్చినవి సరిపోక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ప్లాట్‌ఫాం మీదకు వచ్చిన ప్రతి బస్సు క్షణాల్లో కిక్కిరిసిపోతోంది. దసరా రద్దీ నేపథ్యంలో ఈ నెల 15 వరకు ఆర్టీసీ వరంగల్ రీజియన్ పరిధిలో -మిగతా2లో

# నష్టం కొండంత.. పరిహారం గోరంత

-మొదటి పేజి తరువాయి

గ్రామాలు, పంటపొలాలు కొట్టుకుపోయి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. సెప్టెంబర్ 1న ఆకేరు వాగు ఉగ్రరూపం దాల్చడంతో వాగు పరివాహక ప్రాంతాలు అతలాకుతలమయ్యా యి. మరిపెడ మండలం సీతారాంతండా, ఉల్లేపల్లి, నెల్లికుదురు మండలం సీతారాం తండా, డోర్నకల్ మం డలం దుబ్బతండాలు వరద ప్రభావం నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నాయి. ఇళ్లు పచ్చని పంట పొలాలు ఆకేరు నీటి ప్రవాహంతో ప్రకృతి మనోహరంగా ఉండే తండాలు, గ్రామాలు ఆగమయ్యాయి.

**ముఖ్యమంత్రి భరోసా ఇచ్చినా..**

సెప్టెంబర్ 3న స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి మరిపెడ మండలం సీతారాంతండాకు వచ్చి బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. తండావాసులకు మరోచోట ప్రభుత్వ స్థలం ఇచ్చి ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇస్తామ ని హామీ ఇ చ్చారు. తక్షణ సాయం కింద ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలో డబ్బులు వేస్తామని చెప్పా రు. కానీ నేటికి వరదలు వచ్చి 41రోజులు గడిచినా హామీలకు దిక్కులేకుండా పోయింది. తండాను మార్చడం దేవుడెరుగు నష్టపరిహారం కూడా అందకపోవడంతో తం డావాసులు, రైతులు దీనంగా ఎదురుచూస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 18,406 మంది రైతులకు సంబంధించి 14,669.22 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు నిర్ధారించారు. ఎకరాకు రూ.10వేల చొప్పున అందిస్తామని హామీ ఇచ్చి, నిధులు విడుద ల చేసినా రైతుల బ్యాంకు ఖాతాలో ఇప్పటివరకు నగ దు జమ కాలేదు. వరదల ధాటికి జిల్లాలో 610 ఇళ్లు లు కూలిపోగా, 1,180 ఇళ్లు వరదలో మునిగిపోయా యి. కూలి పోయిన ఇళ్లకు రూ.16,500, నీట మునిగిన ఇళ్లకు రూ.10వేల చొప్పున అందిస్తామని హామీ ఇచ్చి అరకొరగా అందించి చేతులు దులుపుకొన్నారు.

**ఆదుకుంటుమన్నరు.. పట్టించుకోవడం లేదు**

రెక్కాడితే డొక్కాడని ని రుపేద కుటుంబం మా ది. మాకు గుంట భూ మి కూడ లేదు. రోజు ఖ మ్మం వెళ్లి హొటల్‌లో సప్లయర్‌గా పనులు చేస్తే నే పూట గడిచేది. అర్ధరాత్రి ఆకేరు వాగు మా ఇంటిని ముంచింది. మరో ఫీటు నీళ్లు వస్తే అందరం చచ్చిపోయేటోళ్లం. ఇంట్లో ఉన్న వస్తువులన్నీ నీళ్లలో కొట్టుకుపోయాయి. ప్ర భుత్వం కేవలం 10వేలు మాత్రమే ఇచ్చిం ది. స్వయంగా సీఎం వచ్చినా ఇల్లు చూసిం డ్రు. ఢిల్లీ సార్ వాళ్లు కూడా వచ్చిన్రు. ఫొటో లు తీసుకున్నరు. రోజులు గడుస్తున్నా పట్టించుకున్నోళ్లు లేరు. పైరవీ చేయించుకున్నోళ్లకు రూ. 16,500 వచ్చె. గింత అన్యాయం ఉంటదా ఎక్కడన్నా.

# బస్సుల్లేవ్..

-మొదటి పేజి తరువాయి

900కుపైగా సర్వీసులు నడిపిస్తున్నది. అయితే పలు బస్టాండ్లలో రద్దీ ఎక్కువగా ఉండడంతో బస్సులు అందుబాటులో లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

బస్టాండ్లలో బస్సులు లేక ప్రయాణికులు పిల్లాపాపలతో పడిగాపులు గాస్తున్నారు. బస్సు దొరికితే చాలు కనీసం నిలబడి అయినా వెళ్దామని ఎదురుచూస్తున్నారు. వరంగల్ నుంచి వివిధ రూట్లలో ఎక్స్‌ప్రెస్, సూపర్‌లగ్జరీ బస్సులను రెగ్యులర్‌తోపాటు ప్రత్యేక బస్సులనూ ఆర్టీసీ నడిపిస్తోంది. డీలక్స్ బస్సునూ ప్రత్యేక బస్సుగానే నడిపిస్తూ అధిక చార్జీలు వసూలు చేస్తున్నది. దీంతో సూపర్ లగ్జరీ చార్జీలను డీలక్స్ మించిపోయాయి. ప్రత్యేక సర్వీసుల టికెట్ బేసిక్ ధరలో 25 శాతం పెంచేశారు. దీంతో చార్జీ లు భారీగా పెరిగాయి. ఇక శనివారం నుం చి 50 శాతం పెంచే అవకాశాలున్నాయి. సూపర్‌లగ్జరీ, రాజ ధాని, గరుడ బస్సులకు ఆన్‌లైన్ చెల్లింపుల్లో ప్రతి టికెట్‌పై అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారు.

పలుచోట్ల ప్రయాణికులు డ్రైవర్లతో వాగ్వాదానికి దిగుతున్నారు. ఆర్టీసీ బస్సులు అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు ప్రైవేట్ వా హనాలను ఆశ్రయిస్తున్నారు. ప్రైవేటు వా హనాల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా చార్జీ లు వసూలు చేస్తున్నారని వారు మండిపడుతున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మహబూబాబాద్ నుంచి హైదరాబాద్, నల్లగొండ, కరీంనగర్, ఆదిలాబాద్, వేముల వాడ రూట్ లో ఎక్కువ బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు కిక్కిరిసి వెళ్తున్నారు. ప్రధానంగా ఇనుగుర్తి, తాళ్లపూసపల్లి, వేంనూర్ గ్రామాలకు బస్సులు రాక ట్రాలీ ఆటోలు, టాటా ఏస్‌లను ఆశ్రయిస్తున్నారు. కనీసం ఐదారు గంటలు బస్సుల కోసం ప్రయాణికులు వేచి ఉండాల్సి వస్తున్నది.

## నాంపల్లిలో అమ్మవారి విగ్రహం ధ్వంసం

**హైదరాబాద్ :** ప్రతీ ఏడాది ఎక్కడో దగ్గర హిందు ఆరాధ్య విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారు కొందరు వ్యక్తులు. తెలుగు రాష్ట్రాల్లో ఇది మరీ ఎక్కువ. తాజాగా హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అమ్మవారి విగ్రహం ధ్వంసం చేశారు గుర్తు తెలియని వ్యక్తులు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎగ్జిబిషన్ సొసైటీ సిబ్బంది ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేశారు. రాత్రి దండియా కార్యక్రమం పూర్తయ్యే వరకూ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఉన్నారు పోలీసులు. అర్ధరాత్రి ఎవరూ లేని సమయంలో విగ్రహాన్ని ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు.కరెంట్ ఆపేసి సీసీ కెమెరాలు ధ్వంసం చేసి, ఆపై అమ్మవారి విగ్రహం డ్యామేజ్ చేశారు. అమ్మవారి చేతి విరిగిపడి కింద ఉంది. ఉదయం చుట్టుపక్కలున్న భక్తులు విగ్రహం డ్యామేజ్ అయిన విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న?రు అబిడ్స్ ఏసీపీ చంద్రశేఖర్.ఘటన జరిగిన ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారాయన. వెంటనే కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు బేగంబజార్ పోలీసులు. ఈ ఘటనపై భక్తుల మండిపడుతున్నారు. విగ్రహంపై దాడి చేసిన దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని పలు హిందు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.గతంలో కాకినాడలో ఇలాంటి ఘటన జరిగింది. దుర్గామాత అమ్మవారి విగ్రహాలను ధ్వంసం చేశారు గుర్తు తెలియని వ్యక్తులు. అప్పట్లో ఈ వ్యవహారంపై పెద్ద రచ్చ అయ్యింది. ఇప్పుడు హైదరాబాద్ వంతైంది.

## చెరువులో నిర్మాణం.. అధికారుల అలసత్వం...



-మొదటి పేజి తరువాయి

ఊరుకున్నారు. తీరా మూడు అంతస్తుల స్లాపులు పూర్తి అయిన తరువాత నోటీసులు ఇచ్చి నిర్మాణాన్ని నిలిపిన సంఘటన ఆత్మకూరు మండలం హౌస్ బూజుర్గ్ గ్రామ పంచాయితీ పరిధిలో కటాక్షపూర్ పెద్ద చెరువు ఆనుకొని అధికారులు ఓ ఇంటి నిర్మాణానికి అనుమతి ఇచ్చారు. కేవలం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ చూసి అనుమతులు ఇచ్చారు. హద్దుల్లో ఎవరు ఉన్నారు.. నిర్మాణానికి రెండు వైపులా చెరువును హద్దులుగా కలిగి ఉన్న విషయాన్నీ అధికారులు చూడలేదు. కనీసం ఫీల్డ్ ఎంక్వయిరీ చేయకుండా అనుమతులు ఇచ్చారు. అనుమతులు ఇవ్వటానికి అధికారుల చేతి వాటం పని చేసిందని సర్వత్రా విమర్శలు వినిపిస్తుంది. తీరా ఆ నిర్మాణం చెరువు మత్తడికి దగ్గరగా అని తెలియగానే నోటీసులు ఇచ్చి నిర్మాణాన్ని నిలిపివేశారు. సదరు ఇంటి యజమాని మూడు అంతస్తులు నిర్మిస్తున్న చూసి చూడకుండా కళ్ళు మూసుకున్న అధికారుల నోటీసులతో నిర్మాణం ఆగిపోయింది.

ఎంపీడీఓ వివరణ కోరగా.. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఆధారంగా అనుమతి ఇచ్చాము. ఇంటి యజమాని నిర్మాణానికి ముందు స్థల పరిశీలన చేయలేదు. చెరువులో నిర్మాణం చేస్తున్నట్లు మా దృష్టికి రాగానే నిర్మాణం నిలిపి వేసి ఎస్సారెస్పీ, రెవెన్యూ అధికారులకు తెలియ పరిచాము. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ మార్కింగ్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. గ్రామ పంచాయితి పరిధిలో అనుమతి ఇచ్చినట్లు చెప్పారు. ఎన్ని ఫ్లోర్స్ పర్మిషన్ ఇచ్చారనేది అనేది తనకు తెలియదన్నారు. అధికారుల చేతివటం చూపెట్టినట్లు పలువురు అధికారుల చేతులు తడిపినట్లు గ్రామస్తులు చర్చించుకున్నట్లు సమాచారం.

## తండ్రిని పట్టించుకోని కొడుకు

**కరీంనగర్ :** ఆ తండ్రికి ఇద్దరు కొడుకులు.. వారిద్దరి చూసి తెగ మురిసిపోయేవాడు. తన జీవితం రాజ భోగంగా ఉంటుందని భావించాడు. వారిద్దరు పెద్దవాళ్లయ్యారు.. పెళ్లి చేశాడు. ఇంతలో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ప్రభుత్వం ఇచ్చింది. ఆ ఇంటిని పెద్ద కొడుకు తన భార్య పేరిట రాయించుకున్నాడు.చివరకు ఆ తండ్రిని రోడ్డు మీదకు గెంత్తేశారు కొడుకులిద్దరు. రోడ్డుపై భిక్షాటన చేస్తూ కడుపు నింపుకునేవాడు. ఈ విషయం ఆయన ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లాడు పెద్దాయన. రంగంలోకి దిగిన అధికారులు, ఆ కొడుకులిద్దరికీ ఊహించని ఝలక్ ఇచ్చారు. ఇంతకీ ఏం జరిగింది?సిరిసిల్లకు చెందిన అదువాల రాజమల్లుకు ఇద్దరు కొడుకులు. ఒకరు అనిల్‌కుమార్ కాగా, మరొకరు సురేశ్. ఈ ఫ్యామిలీకి రెండేళ్ల కిందట గత ప్రభుత్వం తంగళ్లపల్లి మండలంలో డబుల్ బెడ్రూం ఇంటిని కేటాయించింది. ఇంతవరకు బాగానే సాగింది. ఇక్కడే అసలు కథ మొదలైంది.కొడుకుల మైండ్‌లో ఏం ఆలోచన వచ్చిందో తెలీదు.

## సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా ఆయుధపూజ

**పోలీస్ అధికారులకు సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు**

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**

**సిద్దిపేట :** సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పెద్దకోడూర్ గ్రామ శివారులోగల సాయుధ దళాల కార్యాలయంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, దుర్గదేవి అమ్మవారి నవరాత్రులులో భాగంగా ఆయుధాలకు, ప్రభుత్వ వాహనాలకు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా పూజలు చేశారు, మరియు జమ్మి చెట్టుకు పూజలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చేసే ప్రతి పనిలో అధికారులు సిబ్బంది విజయం సాధించాలని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. శాంతిభద్రల పరిరక్షణలో నేరాల నియంత్రించడంలో జిల్లా పోలీస్ శాఖ ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు, దుర్గమాత కరుణాకటాక్షాలు జిల్లా పోలీసులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించడం జరిగింది చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకోవడం అలనాటి నుంచి వస్తున్న సంప్రదాయం సమాజంలో చెడును పారదోలెందుకు పోలీస్ విభాగం నిరంతరం కృషి చేస్తుందన్నారు. పోలీస్ అధికారులకు మరియు సిబ్బంది, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# అమ్మ వారిని మండపాలను దర్శించుకున్న జె ఎస్ ఆర్

**భీమదేవరపల్లి అక్టోబర్ 11 ప్రజా జ్యోతి :**

నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా అమ్మ వారి మండపాలను దర్శించుకున్న జె ఎస్ ఆర్. అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి కోరుకున్నానన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మ వారి మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు దుర్గాదేవి అమ్మ వారిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులు పాడి పంటలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. వీరి వెంట బీజేపీ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్ గౌడ్,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉసకోయిల కిషన్,మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు శ్రీనివాస్, మధుకర్, మండల మహిళా అధ్యక్షురాలు అంబిరు కవిత, శనిగరపు ఐలయ్య,బైరి సదానందం,దొంగల వేణు, సతీష్, తాజా మాజీ ఉప సర్పంచ్ రఘు, అజయ్, అక్షయ్, మిన్ను, లోకేష్, త్రిగణేష్,రాం బాబు, సదానందం, శ్రీనాథ్, గణేష్, చరణ్, లాల్లు,శ్రీలత, సునీత, తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి పరామర్శ.



**రాయపర్తి మండలం 11అక్టోబర్ ప్రజా జ్యోతి :**

పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి మండలం బాల్ నాయక్ తండా చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు గుగులోత్ శీను, నానమ్మ గుగులోత్ డాలి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది . వారి కుటుంబానికి శుక్రవారం మండల పార్టీ నాయకులు నివాళులర్పించి మనో ధైర్యాన్ని కల్పించడం జరిగింది. కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల నాయకులు భూక్య సమ్మయ్య యూత్ నాయకులు కోతి కళ్యాణ్ గణేష్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# కంభాలపల్లి ఊరిలో 12 మందికి టీచర్ కొలువులు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 11(ప్రజాజ్యోతి) :**

పట్టుదల శ్రమకు మం దలంలోని కంబాలపల్లి ఊరిలో పాఠశాల స్థాయిలోనే ఆ గ్రామ విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ ను చాటుకొని ప్రశంసలు అందుకుంటున్న వేళ.. ఏకంగా తామేమి తక్కువ కాదన్నట్లు ప్రతిభ కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు డీఎస్సీ లో రికార్డు స్థాయిలో 12 మంది ఉపాధ్యాయ కొలువులు సాధించి ఆదర్శంగా నిలిచింది ఈ ఊరు... మొన్న విడుదలైన డీఎస్సి ఫలితాల్లో గ్రామానికి చెందిన 12 మంది నిరుద్యోగులు ఏకంగా ఉపాధ్యాయ కొలువు సాధించడం ఎంతో గర్వకారణం అని గ్రామస్తులు పేర్కొంటూ హర్షం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన 12 మంది యువతీ యువకులు ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపిక కావడం ఎంతో గర్వకారణం అని వీరిని నేటి యువకులు, విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని గ్రామ పేరును రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిలబెట్టాలని స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు, ఉపాధ్యాయులు రామసహాయం శ్రీధర్ రెడ్డి వారికి అభినందనలు తెలిపారు. గ్రామంలో డీఎస్సీ లో ఉద్యోగం సాధించిన యువతీ యువకులకు స్ఫూర్తి ఎడ్యుకేషన్ ప్రధానకార్యదర్శి మేకల కృష్ణయ్య కోశాధికారి ఆకుల శ్రీకాంత్ సభ్యులు ఉపేందర్ రెడ్డి రాచకొండ ఉపేందర్ ఉపాధ్యాయులు కొలిశెట్టి భాస్కర్ రవికుమార్ పలువురు గ్రామ పెద్దలు, స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు అభినందనలు తెలిపారు.




# జిల్లా ప్రజలకు విజయదశమి, (దసరా) పండుగ శుభాకాంక్షలు

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 11(ప్రజాజ్యోతి) :**

జిల్లా ప్రజలకు విజయదశమి (దసరా) పండుగ శుభాకాంక్షలు తెలిపారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవి అని, పూలను పూజించే సంస్కృతి కేవలం ఇక్కడ మాత్రమే ఉందని, భక్తి శ్రద్ధలతో బతుకమ్మ పండుగను జరుపుకున్నారని, విజయదశమి సందర్భంగా జిల్లా ప్రజలకు వారు కోరుకున్న రంగాలలో విజయం సాధించాలని హ్లాదకరమైన వాతావరణంలో దసరా పండుగ జరుపుకోవాలని, శుక్రవారం నాడు కలెక్టర్ ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.

# మావోయిస్టుల కదలికలపై నిఘా పెంచాలి

- ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి
- ఆదివాసి ప్రజలకు అండగా ఉండాలి
- విధులలో అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు
- జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్

**వాజేడు, ప్రజాజ్యోతి:**

ఆదివాసి ప్రజల ప్రాణాలు బలిగొంటున్న మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అన్నారు. ములుగు జిల్లా వాజేడు మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం ములుగు జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లో రికార్డ్స్ పరిశీలించి కేసులు నమోదు వాటి యొక్క స్థితిగతులను తెలుసుకొని పెండింగ్ లో ఉన్న కేసులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క కిట్ ఆర్టికల్స్, ఆయుధ సామాగ్రిని పరిశీలించారు. ఎస్పీ డాక్టర్ శబరీష్ మాట్లాడుతూ బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే వారికి రసీదు అందించాలని ఎఫ్ఐఆర్ నమోదు నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఆదివాసి ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉన్నందున వారికి చట్టాల పట్ల




అవగాహన కల్పించి వారికి అండగా ఉండాలని, మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కాబట్టి ప్రజల భద్రతే ధ్యేయంగా పనిచేయాలని అన్నారు. అలాగే పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాలపై నమోదు కాబడిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ ఉద్యోగం అనేది బాధ్యతతో కూడుకున్నదని, క్రమశిక్షణతో ఉద్యోగం చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం దిశగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్కిల్ సిఐ బండారి కుమార్, వాజేడు ఎస్ఐ రుద్రారపు హరీష్, ఎస్ఐ2 ఇమ్మానియేల్, ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# 2004-2005 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**భీమదేవరపల్లి అక్టోబర్ 11 ప్రజా జ్యోతి :**



2004..2005 సంవత్సర విద్యార్థులు20 సంవత్సరాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. శుక్రవారం రోజున జిల్లా సెకండరీ పాఠశాల గట్ల నర్సింగాపూర్ 2004- 2005 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల కలుసు కొని తమ ఉపాధ్యాయులు చెప్పిన విద్యను మళ్లీ 20 సంవత్సరాల తర్వాత ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం జరిగినది చాలామంది విద్యార్థులు విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగులలతో పాటు ప్రైవేటు కంపెనీల లో జాబ్ చేస్తే 30 మంది విద్యార్థులు కలుసు కుని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు కిషన్ రెడ్డి , శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, మల్లికార్జున్ , అబ్దుల్ రఫ్ ,రాజలింగం, కరుణాకర్, సత్యనారాయణ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆనంద భాష్పాంజనేయ స్వామి దేవస్థానంలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

**– అమ్మవారికి అఖండ నామస్మరణ**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):**
శ్రీ బాలా మానస మహా విద్యాపీఠం వారి సంకల్పంలో వరంగల్ నగరంలోని రత్న హోటల్ ఎదురుగా గల ఆనంద భాష్పాంజనేయ స్వామి దేవస్థానంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ గురు భవాని ఆధ్వర్యంలో అఖండ శరణు నామస్మరణ ఏకధాటిగా 24 గంటలు పాటు నిర్విరామంగా కొనసాగింది. గురువారం మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభమైన శ్రీ మాత్రే నమః దేవి నామ స్మరణ శుక్రవారం 2 గంటల వరకు ఎక్కడ ఆగకుండా కొనసాగింది. అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి అమ్మవారిని కాళికామాత అవతారంలో భక్తులకు దర్శనం కావించారు. ఇలాంటి నామస్మరణ కాశి, శ్రీశైలం లాంటి పుణ్యక్షేత్రంలో ఇలా అఖండ నామస్మరణలు కొనసాగిస్తారని ఈ పూజతో మానసిక రుగ్మతలు, దూరమై ప్రశాంతత లభిస్తుందని లక్ష్మి నారాయణ గురు భవాని తెలియజేశారు. నవరాత్రులలో భవాని దీక్ష పరులు అమ్మవారి ధ్యానంలో



భజనలు చేస్తూ ఉన్నారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ గురు స్వామి సిరంగి రమేష్, హనుమాన్ వ్యాయామశాల సిబ్బంది, హనుమాన్ దేవాలయ సిబ్బంది, భవాని దీక్ష దారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 19న సుద్దాల హనుమంతు జానకమ్మ జాతీయ అవార్డు అరుణోదయ నాగన్నకు ప్రదానం

**–పోస్టర్ ఆవిష్కరించిన జనగామ కళా,సాహిత్య సంస్థలు**

**–అతిథిగా హాజరైన ప్రముఖ కవి యోచన**

**జనగామ అక్టోబర్ 11(ప్రజాజ్యోతి):–**
తాడిత పీడిత ప్రజల వైపు నిలబడి వర్గపోరు బాటలో గళంలో గర్జించిన అలుపెరుగని ప్రజా వాగ్గేయకారులు అరుణోదయ నాగన్న అని పలువురు కొనియాడారు. జనగామ జిల్లా కేంద్రంలో శుక్రవారం జనగామ రచయితల సంఘం, కవులు కళాకారుల ఐక్యవేదిక, స్వేచ్ఛా పబ్లికేషన్స్ జనగామ సంయుక్త అధ్వర్యంలో ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ తండ్రి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, ప్రజా గాయకుడు సుద్దాల హనుమంతు జానకమ్మ జాతీయ పురస్కార అవార్డును అరుణోదయ నాగన్నకు ప్రదానం చేయనున్న నేపథ్యంలో జనగామ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాగన్న ఈ అవార్డు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుద్దాల పౌండేషన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 19న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే అవార్డు ప్రదానోత్సవం విజయవంతం చేయాలని, జనగామ నుండి కవులు కళాకారులు భారీ



సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రముఖ కవి యోచన హాజరుకాగా ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కవులు కళాకారులు సాంబరాజు యాదగిరి, జి.కృష్ణ, పానుగంటి రామమూర్తి,జోగు అంజయ్య, కోడం కుమారస్వామి, అయిలా సోమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, గుగ్గిళ్ల నర్సయ్య, గట్టగల్ల సంజీవ, చిలుమోజు సాయికిరణ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, పిన్నింటి రత్నం, జనగామ శంకర్, మాన్యపు భుజేందర్, అంకాల సోమయ్య, చాపల మహేందర్, గూటం రమేష్, రాగల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు కోటలో రావణ వధకు ఏర్పాట్లు పూర్తి

**– ఉత్సవ కమిటీ అధ్యక్షులు భోగి సురేష్**


**వరంగల్ సిటీ, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):**
నగరంలోని ఖిలా వరంగల్ తూర్పు కోటలో దసరా పర్వదినం సందర్భంగా శుక్రవారం దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ అధ్యక్షుడు భోగి సురేష్ తెలిపారు. గురువారం రావణ వద ఏర్పాటుకు కావాల్సిన గోవా నిర్మాణంకు పనులను అధ్యక్షులు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం భోగి సురేష్ మాట్లాడుతూ శనివారం సాయంత్రం 6 గంటలకు కోట దర్వాజ వద్ద తూర్పు కోట బతుకమ్మ, దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా దసరా వేడుకలు, రావణ వధ కార్యక్రమం జరుగుతుందని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు. ఉత్సవ నిర్వహణకు సహకరించిన దాతలకు సత్కారము, పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు అబ్బురపరిచే బాణసంచా వెలుగులతో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రివర్యులు కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. స్థానిక కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, మాజీ కార్పొరేటర్లు కక్కే సారయ్య, అచ్చ లక్ష్మి వీరేష్ బాబు, బిల్లా కవిత శ్రీకాంత్ మరియు



ఉత్సవ కమిటీ నాయకులు, స్థానిక ప్రముఖులచే కార్యక్రమ నిర్వాహణ ఉంటుందని తెలిపారు. ఇటు ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో ప్రజానీకం హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కందిమల్ల మహేష్, బోయిని దూడయ్య, బెడద వీరన్న, సంగరబోయిన చందర్, అరసం రాంబాబు, గన్నారపు రమేష్, ధర్మరాజు, శ్రీధర్, ఎసిరెడ్డి రమేష్, బోలుగొడ్డు శ్రీనివాస్, అల్లం కేశవులు, అమర్, కుమార్, కర్ణాకర్, బంగారి శ్రీనివాస్, నవీన్, రవీందర్, ఐలయ్య, కుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి మృతితో చెరుకూరులో విషాదఛాయలు

**వాజేడు, ప్రజాజ్యోతి:**
ములుగు జిల్లా వాజేడు మండలంలోని చెరుకూరు గ్రామానికి చెందిన యాలం భూపతి రావు(32) స్నేహితులతో కలిసి గురువారం రాత్రి తాడ్వాయి మండలం బీరెల్లి కాటాపూర్ గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలకు వెళ్లి తిరిగు ప్రయాణంలో రాత్రి మూడు గంటల సమయంలో బంజారా గ్రామ పరిధిలోని రహదారిపై చెట్టు విరిగి పడి ఉన్న చెట్టును



గమనించకపోవడంతో ద్విచక్ర వాహనం చెట్టుకు ఢీకొనగా భూపతిరావు అక్కడికక్కడే మృతి చెందడంతో చెరుకూరు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తన స్నేహితులకి తీవ్ర గాయాలు అవ్వడంతో వైద్యశాలకు తరలించారు. ఇతను గత కొన్ని నెలలుగా తాడ్వాయి హరిత హోటల్ నందు హోటల్ మేనేజ్మెంట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఇతనికి భార్య, ఒక అబ్బాయి ఉన్నారు.

# దుర్గా మాతని దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి



**భీమదేవరపల్లి అక్టోబర్ 11 ప్రజా జ్యోతి.**
దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజ నిర్వహించిన మాజీ శాసనసభ్యులు, సహకార సొసైటీ అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం మండలం లోని కొత్తపల్లి గ్రామంలో దసరా శరణవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొలువైన దుర్గా మాత ని హుస్నాబాద్ నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకి, హుస్నాబాద్ నియోజకవర్గం ప్రజలకి ప్రత్యేకంగా దసరా శుభాకాంక్షలు తెలియచేస్తూ ఆ దుర్గా మాత ఆశీషులు, కటాక్షం అందరికి అన్ని వేళల ఉండాలని అలాగే రైతులు, ప్రజలు అందరు పాడి పంటలతో సుఖ సంతోషం తో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు... వీరి వెంట ముల్కనూర్, కొత్తపెల్లి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉన్నారు.

# దోషులని కఠినంగా శిక్షించాలి శ్రీకాంత్



**జనగామ అక్టోబర్ 11( ప్రజా జ్యోతి ):-**

.హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నవరాత్రుల సందర్భంగా ప్రతిష్ఠించిన దుర్గ అమ్మవారి విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం తెల్లవారుజామున విద్యుత్ సరఫరా నిలిపివేసి సీసీ కెమెరాలు ధ్వంసం చేసి మరీ అమ్మవారి విగ్రహం ధ్వంసం చేయడం బాధాకరమని. బాధ్యులైన వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని జనగామ జిల్లా హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు చుంచు శ్రీకాంత్ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినయ్, రాజు, అను ప్రసాద్, విగ్నేష్ పటేల్, అరుణ్, పృద్వి, కళ్యాణ్ పాల్గొన్నారు.

# దుర్గా మాతని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు



**భీమదేవరపల్లి అక్టోబర్ 11 ప్రజా జ్యోతి**

దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజ నిర్వహించిన మండల కాంగ్రెస్ నాయకులు. శుక్రవారం మండలం లోని కొత్తపల్లి గ్రామంలో దసరా శరణవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొలువైన దుర్గా మాత ని వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు పెద్ది వెంకట్ నారాయణ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు కొత్త పెల్లి దుర్గామాత మండపం వద్ద కొత్తపెల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ గుప్తా ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం సొంత ఖర్చులతో నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ది వెంకట్ నారాయణతో పాటు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకి, హుస్నాబాద్ నియోజకవర్గం ప్రజలకి ప్రత్యేకంగా దసరా శుభాకాంక్షలు తెలియచేస్తూ ఆ దుర్గా మాత ఆశీషులు, కటాక్షం అందరికి అన్ని వేళల ఉండాలని అలాగే రైతులు, ప్రజలు అందరు పాడి పంటలతో సుఖ సంతోషం తో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు... వీరి వెంట కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ గుప్తా , పూస కోయిల ప్రకాష్ , కొలుగూరి రాజు, ఆదరి రవీందర్ , ప్రమోద్ రెడ్డి,గజ్జల రమేష్ , సదానందం ,మీస మహేష్ , ముల్కనూర్, కొత్తపెల్లి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉన్నారు.

# దామేశ్వరాలయంలో పిడియాట్రిక్ వైద్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

**-పిడికాన్ సదస్సును విజయవంతం చేయండి**

**దామెర, అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి):**

దామేశ్వరాలయంలో పిడియాట్రిక్ వైద్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ పిడికాన్ సదస్సును విజయవంతం చేయాలని పిడియాట్రిక్ అకాడమీ వైద్యుల బృందం కోరారు. ఈ మేరకు శుక్రవారం దామెర మండల కేంద్రంలోని దామేశ్వరాలయంలో పీడియాట్రిక్ అకాడమీ వైద్య బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 18 నుంచి మూడు రోజుల పాటు టీజీ పిడికాన్ వరంగల్-2024 పేరుతో నిర్వహించనున్న పిడియాట్రిక్ సదస్సును విజయ వంతం చేయాలంటూ దుర్గామాత సన్నిధిలో పీడియాట్రిక్ వైద్యులు పూజలు నిర్వహించారు. వరంగల్ లోని సత్యసాయి కన్వెన్షన్ ఆవరణలో 10వ పిడియాట్రిక్ అకాడమీ అఫ్ తెలంగాణ స్టేట్ (పీఏటీఎస్) వార్షిక సదస్సును జయప్రదం చేయాలని పిడియాట్రిక్ వైద్య బృందం కోరారు. ఆలయ



ఆర్చకులు నాగిళ్ల రాజుశర్మ వేద మంత్రాల నడుమ ప్రత్యేక పూజలు జరిపి, ఆశీర్వచనం చేశారు. పిడియాట్రిక్ డాక్టర్ మల్లాడి శ్రీరాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో వరంగల్, హనుమకొండ, కాజీపేట తదితర ప్రాంతాల నుంచి పిల్లల వెద్యులు పాల్గొన్నారు.

# కాటమయ్య రక్షణ కవచాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-అనాది నుండి గ్రామాల్లో ఆర్థిక అభివృద్ధికి గీతా కార్మికులదే అగ్ర భాగం**

**-గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడింది.:నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నర్సంపేట:ప్రజాజ్యోతి**



నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో 199 ఉంది గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి గారు మాట్లాడుతూ కాటమయ్య కవచం కిట్లను గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అనాది నుండి గీత కార్మికులు గ్రామాలలో ఆర్థిక అభివృద్ధికి అగ్రభాగాన నిలిచారని గీత కార్మికుల కులవృత్తి ద్వారా గ్రామాల్లో ఉన్నటువంటి డబ్బు పట్టణాలకు వెళ్ళేది కాదని ఈరోజు ఇంగ్లీష్ మందులతో యువకులు ప్రాణాలకు ప్రమాదం జరుగుతుందని ఎంతో నాణ్యమైన కళ్ళు ప్రజలకు అందించి వారి ఆరోగ్యానికి గీత కార్మికులు దోహదపడేవారని కులవృత్తుల ద్వారా గ్రామాల అభివృద్ధి చెందుతాయని అన్నారు. గీత కార్మికులకు మేనిఫెస్టోలో ఉన్న విధంగా అన్ని పథకాలను పూర్తిస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని గీత కార్మికులకు కంఠమహేశ్వర స్వామి దేవాలయాలకు అవసరమైన సహకారాన్ని అందిస్తానని ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి తాత్కాలికంగా దెబ్బలు తాగిన వారికి గతంలో పదిహేను వేల రూపాయలు ఇచ్చేవారని రాబోయే రోజుల్లో 25000 ఇచ్చే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ఏడు మండలాలకు గాను నర్సంపేట మండలంలోని 34 మంది గీత కార్మికులకు చెన్నారావుపేట మండలంలో 24 మంది గీత కార్మికులకు దుగ్గొండి మండలంలో 31 మంది కార్మికులకు ఖానాపురం మండలంలో 37 మంది కార్మికులకు నల్లబెల్లి మండలంలో 33 మంది కార్మికులకు నెక్కొండ మండలంలో 40 మంది కార్మికులకు ఈరోజు ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా కాటమయ్య రక్షణ కవచం కిట్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత ఎక్సైజ్ శాఖ డిఎస్పి మురళీధర్ సిఐ నరేష్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, ఎలకంటి విజయ్ కుమార్. మోకు దెబ్బ రాష్ట్ర నాయకులు అనంతుల రమేష్ గోపా డివిజన్ అధ్యక్షులు రాముని సుధాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు గీత కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బాలుడి ప్రాణాలు కాపాడిన మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్

**-స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో..సన్మానం**

**నర్సంపేట:ప్రజాజ్యోతి**



నర్సంపేట మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు రాత్రి అంగడి సెంటర్ లో జరుగుతున్న బతుకమ్మ ఉత్సవాల్లో తన విధులు నిర్వహిస్తున్న క్రమం లోబతుకమ్మ లను నిమజ్జనం చేస్తున్న సమయం లో కాలువలో నీళ్లు నిండుగా ఉన్నాయి. అనుకోకుండా అటూ ప్రక్కనఒక బాలుడు ఆ కాలువ లోతు లో పడి మునిగిపోయి చేతులు పైకిఉండటం చూసిన శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు వెంటనేకాలువలో దూకి బాలుడి ప్రాణలను రక్షించాడు.విషయం తెలుసుకున్న స్వచ్ఛంద సంస్థల భాధ్యులు వారిని మున్సిపల్ ఆఫీసు లో ఘనంగా శాలువా తో సన్మానించిఅభినందించారు.కార్యక్రమంలోవినియోగదారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గిరిగాని,సుదర్శన్, ఏ.స్.ఆర్. స్వచ్ఛంద సంస్థ,నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్,స్వచ్ఛంద సంస్థబి సభ్యులు తొగరు దేవేందర్ , పాలడుగుల నాగరాజు,మెడికల్ అసోసియేషన్,జాయింట్ సెక్రటరీ రవికాంత్,మున్సిపల్ ఉద్యోగులు అశోక్,కుమార్,నరసింహస్వామి,సదయ్య,కాటశ్రీనివాస్,రవీందర్,బాబు, కర్ణకర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు

-అమరావతి విద్యాలయం హెచ్ ఎమ్ వీరగాని రాజయ్య

-డీఎస్సీలో ఎంపికైన 11 మందికి సన్మానం

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి):**

ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని అమరావతి విద్యాలయం ప్రధానోపాధ్యాయుడు వీరగాని రాజయ్య అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో ఉన్న అమరావతి విద్యాలయంలో ఇటీవల జరిగిన డీఎస్సీ ఫలితాలలో ఉపాధ్యాయులుగా ఎంపికైన అమరావతి విద్యాలయం విద్యార్థులు 11 మందిని శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా వీరగాని రాజయ్య మాట్లాడారు.సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదని, మిమ్మల్ని మార్గదర్శకులుగా తీసుకొని మీ అడుగు జాడల్లో నడుస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ పౌరులుగా ఎదుగుతారన్నారు.ఇప్పుడు మీ వద్ద చదివేవాళ్ళు 10, 20 సంవత్సరాల్లో ఉన్నత స్థానంలో ఉంటారని, ఉపాధ్యాయుల సహకారం వల్లనే మనమందరం ఈ స్థాయికి చేరుకున్నామని తెలిపారు.ప్రతిఉపాధ్యాయుడు కష్టపడి పనిచేసి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని కోరారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయులుగా



ఎంపికైన అమరావతి విద్యాలయం విద్యార్థులు దొడ్ల సృజన,పెంట సృజన, బస్వోజు మమత,కొండ శ్రీకాంత్,పబ్బ రాజు గౌడ్,పబ్బ రమేష్ గౌడ్,బీరెల్లి అశోక్,పోలోజు ప్రశాంత్,పిఈటిగా నక్కరాజు, ఇటీవల గురుకులంలో జూనియర్ లెక్చరర్లుగా గోగు రాజస్వామి, బీరెల్లి సమ్మయ్యలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో అమరావతి విద్యాలయం డైరెక్టర్లు మూల రాజయ్య,వీరగాని ఆనందం,అంతటి సుమలత, ఉపాధ్యాయులు జేరిపోతుల కిరణ్,గతంలో విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు గందం లక్ష్మణ్,రంగిశెట్టి రాజేందర్, అంతటి వెంకటేశ్వర్లు, బస్వోజు రమణాచారి,పాఠశాల సలహాదారులు కొంద తిరుపతి, బైరి సంతోష్ తదితరులున్నారు.

# ఆరోగ్య సమస్యలు తట్టుకోలేక మహిళ ఆత్మహత్య

-చికిత్స పొందుతూ ఎంజీఎం లో మృతి

**ఆత్మకూరు, అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి):**

ఆరోగ్య సమస్యలు తట్టుకోలేక మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆత్మకూరు మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన దూలం సమ్మక్క (83) వయస్సు పై బడి ఆరోగ్య సమస్యలతో బాధ పడుతుండేది. ఈ విషయాన్నీ అప్పుడప్పుడు కుటుంబ సభ్యులకు తెలియపరిచేది. శుక్రవారం బాత్రూమ్ క్లీనర్ ను థమ్స్ అప్ లో కలుపుకొని తాగింది. చనిపోవాలని తాగిన విషయాన్నీ కుటుంబ సభ్యులకు తెలిపింది. కుటుంబ సభ్యులు వెంటనే వరంగల్ లోని ఎంజీఎం కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది. సమ్మక్క కొడుకు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# దసరా వేడుకల్లో జాగ్రత్తలు వహించాలి

-దామెర ఎస్సై కొంక అశోక్

**దామెర, అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి):**



దసరా (విజయ దశమి) వేడుకల్లో జాగ్రత్తలు వహించాలని దామెర ఎస్సై కొంక అశోక్ తెలిపారు. ఈ మేరకు దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలకు పలు సూచనలు చేశారు. వేడుకల్లో ఎటువంటి హింస కు పాల్పడవద్దు, ఘర్షణ లకు తావు ఇవ్వకూడదు. ప్రశాంతమైన వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని సూచించారు. గ్రామాల్లో దసరా నిర్వహించే సమయంలో గ్రామ ప్రత్యేక అధికారులకు, పోలీసులకు ప్రజలు సహకరించాలని తెలిపారు. దుర్గా దేవి నవరాత్రి ముగింపు, శోభాయాత్ర లలో డిజె లకు అనుమతి లేదన్నారు. డీజే లు వినియోగిస్తే కేసులు నమోదు చెస్తామన్నారు. గ్రామాల్లో టపాకాయలు కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామంలో ఏదైనా ఘర్షణ జరిగితే వెంటనే డయల్ 100 కు కానీ, పోలీస్ స్టేషన్ కు కానీ సమాచారం అందించాలని తెలిపారు. ఎస్సై - 8712685228, 8897157403, పోలీస్ స్టేషన్ 8712685020 సెల్ నంబర్లలో సమాచారం అందించాలని కోరారు.

# పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రామాణిక విద్యను అందించడమే లక్ష్యం





– రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ

**వరంగల్ సిటీ, అక్టోబర్ 11(ప్రజాజ్యోతి):**

పేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సమీకృత గురుకులాల ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం తీసుకున్న నేపధ్యంలో వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలో మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పాఠశాల భవన నిర్మాణానికి శుక్రవారం మంత్రి కొండా సురేఖ, శాసన మండలి ఉప సభాపతి బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా లతో కలిసి ఖిలా వరంగల్ మండలం, ఉర్సు గుట్ట రంగలీలా మైదానం వద్ద నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది 5 వేల కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటుకు నిర్ణయించి మొదటి విడతలో 28 అసెంబ్లీ నియోజకవర్గాలలో నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసుకున్నామని అన్నారు. అందులో భాగంగా శుక్రవారం వరంగల్ నియోజకవర్గంలోని ఉర్సులో శంకుస్థాపన చేయడం సంతోషకరమని తెలిపారు. మిగతా అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెండో విడతలలో నిర్మాణ పనులు చేపడతామన్నారు. ఈ సమీకృత గురుకులాలు ఒక్కొక్కటి 20 ఎకరాల విస్తీర్ణంలో 4వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో ఉచితంగా విద్య అందించడం జరుగుతుందని, ఇంటిగ్రేటెడ్ స్కూల్ ల నిర్మాణాన్ని స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వరంగల్ నియోజకవర్గ పరిధిలోనే నిర్మిస్తామని, విద్యార్థులకే కాకుండా బోధన, బోధనేతర సిబ్బందికి అక్కడే క్వార్టర్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ పాఠశాలలో చదువుల పేరిట ఒత్తిడి సృష్టించే వాతావరణము కాకుండా క్రీడలు వినోదం వంటివి కూడా విద్యార్థులకు అందిస్తామన్నారు. విద్యార్థులలో సమైక్య భావం పెంపొందిస్తామని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం విద్యా, వైద్యం, సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేయాలని పట్టుదలతో ఏ కార్యక్రమాన్ని తీసుకుంటే వాటిని త్వరితంగా అమలులోకి తీసుకువస్తారని, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్లో నిర్ణయం తీసుకున్న వారం రోజుల్లోపే అమల్లోకి తీసుకువచ్చారని, అదేవిధంగా డీఎస్సీ టీచర్ల నియామకం, వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగుల నియామకం కూడా చెప్పటం జరిగింది అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన ప్రభుత్వ పాఠశాలలో సదుపాయాలను ఇంకొన్ని మిగిలి ఉంటే త్వరితంగా పూర్తి చేయాలన్నారు. అన్ని దానాల కెల్లా విద్యా దానం గొప్పదని, ఎవరు విద్యను దొంగలించలేరని, రిటైర్ అయిన ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్య బోధించి సమాజానికి సమర్థవంతమైన పౌరులుగా అందించాలన్నారు. తాను జిల్లా కలెక్టర్, శాసనమండలి వైస్ చైర్మన్లు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నారని కృషి, పట్టుదల ఉంటే విజయం సాధించవచ్చని మంత్రి అన్నారు. 25 సంవత్సరాల క్రితం శాయంపేట వంచనగిరి తదితర ప్రాంతాల్లో గురుకులాల్లో కేజీబీవీలు, జూనియర్ కాలేజ్ ల నిర్మాణానికి ఉచితంగా స్థలం కేటాయించినట్లు మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. శాసనమండలి ఉప సభాపతి డాక్టర్ బండ ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్య బోధించుటకు ఏర్పాటుచేసిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కు పాఠశాలల్లో నాలుగో తరగతి నుండి 12వ తరగతి వరకు విద్య బోధించడం జరుగుతుందని, గతంలో ఉన్న గురుకులాలలో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకే ఉండేదని అన్నారు. 12వ తరగతి వరకు విద్యా బోధించడం వల్ల ఇతర వృత్తి విద్య కోర్సులు చేసే అవకాశం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చారితాత్మిక, విప్లవాత్మక నిర్ణయం అన్నారు. జిల్లాలో 1014 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అందులో 39 రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయని, ఇందులో ఒక లక్ష 14 వేల మంది విద్యను అభ్యసిస్తున్నరని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు మరుపల్ల రవి, గుండు చందన పూర్ణచందర్, పల్లం పద్మ రవి, సోమిశెట్టి ప్రవీణ్, సురేష్ జోషి, బస్వరాజు కుమారస్వామి, వేల్పుగొండ సువర్ణ సురేష్, ఎన్పీడీసీఎల్, రెవెన్యూ, విద్యాశాఖ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాల సంఘం కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**హన్మకొండ, అక్టోబర్ 11:**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలోని మాల సంఘం కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా గూడెం లింగయ్య,ఉపాధ్యక్షుడిగా బండి చంద్రమౌళి,కార్యదర్శిగా గూడెం సుమన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన గూడెం లింగయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు మాల సంఘం బలోపేతానికి కృషి చేయడంతో పాటు సభ్యుల కష్టసుఖాలలో తోడుగా ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా వారు మాల సంఘం సభ్యులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**బచ్చన్నపేట అక్టోబర్ 11(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంచాల వెంకటయ్య మృతి తో పాటు పస్తం పోచయ్య భార్య మృతి చెందగా ఇరువురి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ జంగిటి విద్యానాథ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇరు కుటుంబాలను పరామర్శించి.కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఆయనతోపాటు పార్టీ నాయకులు జంగిటి విద్యనాథ్. అల్వాల ఎల్లయ్య. దిడ్డిగా రమేష్. గుర్రపు బాలరాజు. దేవరకొండ రమేష్. అవధూత శ్రీనివాస్. వల్లాల సత్యనారాయణ. సూత్రమె రమేష్. గణపురం నగేష్. మల్లేష్. ఎల్లయ్య. చింతల కరుణాకర్. రవి తదితరులు ఉన్నారు.

## దుర్గామాత దీవెనలు అందరిపై ఉండాలి

**-ఇమ్మడి చైతన్య జితెందర్ రెడ్డి**



**బచ్చన్నపేట అక్టోబర్ 11(ప్రజాజ్యోతి):**
మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో దుర్గామాత సన్నిధిలో ఇమ్మడి చైతన్య జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నాదానం చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గామాత దీవెనలు ప్రజలందరిపై ఉండి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆదుర్గామాతను వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి దసరా శుభాకాంక్షలు తెలిపిన శివకుమార్



**లింగాల గణపురం ,అక్టోబర్ ,11( ప్రజాజ్యోతి )::-**
స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి హనుమకొండలోని టీచర్స్ కాలనీ నివాసంలో దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతనంగా జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన కొల్లూరి శివకుమార్ ను శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈ కార్యక్రమంలో లింగాల గణపురం మండలం మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గుడి వంశీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిట్ల బాబు, కాంగ్రెస్ పార్టీ లింగాల గణపురం మండల ఇన్చార్జి బూడిద సదానందం , బొల్లంపల్లి నాగేందర్, బుషిగంపల ఆంజనేయులు గౌడ్ , దారం అశోక్, చాడ బబ్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించినది కెసిఆర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, అక్టోబర్ 11( ప్రజాజ్యోతి ) :-**
గత 10 యేండ్లలో కెసిఆర్ విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించాడని, నాణ్యమైన విద్యను పేద విద్యార్థులకు అందించే ప్రయత్నం చేయలేదని మాజీ ఉప ముఖ్య మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కెసిఆర్ ఒక్కరోజైనా విద్యా వ్యవస్థపై సమీక్ష నిర్వహించిన దాఖలాలు లేవు అని అన్నారు. ట్రిపుల్ ఐటీ సందర్శించిన కేటీఆర్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించలేదని కడియం ఎద్దేవ చేశారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ చెప్పేవి తప్ప వేరే వారు సొంత నిర్ణయాలు తీసుకునే అవకాశం ఎవరికీ రాలేదు అని గుర్తు చేశారు. ఇన్నేళ్ల రాజకీయ అనుభవం, గతంలో విద్యాశాఖ మంత్రిగా పదవీ చేపట్టిన నా సలహాలు సూచనలు, ఆలోచనలు పట్టించుకోలేదని, మిగతా వారి పట్ల అదే తీరుగా వ్యవహారిస్తూ కెసిఆర్ స్వంత నిర్ణయాలు అమలు చేసే వారని అన్నారు. బి ఆర్ ఎస్ నుండి గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నేను నిరుపేద విద్యార్థుల నాణ్యమైన చదువు, విద్యావ్యవస్థ గురించి ఏమైనా సూచనలు ఇస్తే ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు, విద్యార్థులకు మేలు జరిగే విధంగా కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం, ప్రజల సంక్షేమం కోసం, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తోందని కడియం తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి నేను దృఢ సంకల్పంతో ఒక ప్రణాళిక ఏర్పరుచుకొని ముందుకు వెళ్లుతున్నానని, ఎవ్వరూ సోషల్ మీడియా ద్వారా నన్ను ఎన్ని విమర్శలు చేసినా పట్టించుకోనని వ్యాఖ్యనించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గానికి ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు అయ్యాయని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇంటిగ్రేటెడ్ రెవిన్యూ కాంప్లెక్స్ బిల్డింగ్, వంద పడకల ఆసుపత్రి, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అప్ గ్రేడ్, మండలాల్లో, గ్రామాల్లో భవనాలు, రోడ్లు నిర్మాణం వంటివి తప్పక చేయిస్తూ సీఎం రేవంత్ తో ప్రారంభోత్సవాలు జరుపుకుంటామని , నియోజకవర్గ ప్రజలకు రుణ పడి ఉన్నానని,



అభివృద్ధి అంటే చేసి చూపెడతానని తెలిపారు. ఎక్కడా అవినీతికి తావివ్వనని, అక్రమాలకు చోటులేదని, అలాంటి వారికి నేను దూరంగా ఉంటానని, ఎవ్వరైనా అలాంటి వాటికీ పాల్పడితే వారిని ఉపేక్షించేది లేదన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికే నామినేటెడ్ పోస్టులలో, పార్టీ పదవులలో సింహభాగం మొదటి కాంగ్రెస్ నాయకులకే ఉంటుందని ఆ దిశగా మొదటిగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకాలు చూస్తే నా అంకిత భావం అర్థం అవుతుందని తెలిపారు. గ్రూపు రాజకీయాలకు నియోజకవర్గంలో తావులేదు అని కడియం తెలిపారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఎన్నుకోబడ్డ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి కి కడియం శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నుకోబడిన మార్కెట్ కమిటీ సభ్యులను పేరు పేరునా పలకరించారు. వారందరూ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నెల 14 సోమవారం ఉదయం 11 గంటలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బెలిదే వెంకన్న, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బూర్ల శంకర్, పోగుల సారంగపాణి, పొట్లపల్లి శ్రీధర్ రావు, మామిడాల లింగారెడ్డి, ఆన్నం బ్రహ్మారెడ్డి, రాజేష్ నాయక్, తోట వెంకన్న, బెల్లెపు వెంకట స్వామి, చింత ఎల్లయ్య, తదితరుల నాయకులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేట మండల ప్రజలకుదసరా శుభాకాంక్షలు

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి**

**-కాంగ్రెస్ జిల్లాసీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్**

**బచ్చన్నపేట అక్టోబర్ 11(ప్రజాజ్యోతి):**
మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి అన్నారు .కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు జంగిటి.విద్యానాథ్ శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి మండల కేంద్రంలో వారు విలేకరుల తో మాట్లాడుతూ బచ్చన్నపేట పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు దసరా పండుగను సంతోషంగా జరుపుకోవాలని అదేవిధంగా ప్రజలతోపాటు రైతులు పాడిపంటలతో పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుని కోరుకున్నట్లు



తెలిపారు.ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు బాలరాజు.అల్వాల ఎల్లయ్య. దాచేపల్లి నర్సింగరావు. గంధవల కిష్టయ్య. దేవరకొండ రమేష్. పోచంపల్లి శ్రీనివాస్. కుమ్మరి సత్తయ్య. పర్వతం ఉప్పలయ్య. కూరాకుల రవి. మంగళంపల్లి కృష్ణమూర్తి. కర్రే లక్ష్మయ్య. అవధూత శ్రీనివాస్. సూత్రమె రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# రాంపురం పాకాల ఏటి పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలి

**గార్ల,అక్టోబర్ 11(ప్రజా జ్యోతి)**
గార్ల మండల పరిధిలోని రాంపురం పాకాల యేటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కు ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ నుండి నిధులు మంజూరు చేసి పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని సీఎం ముఖ్య కార్యదర్శి , ఐపీఎస్ వి.శేషాద్రి ని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాదులోని వారి కార్యాలయంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గార్ల పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ లు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాలను సమర్పించారు. దీంతో వారు సానుకూలంగా స్పందించి త్వరలో పాకాల



యేటి పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారని గార్ల మండల పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ తెలిపారు...

# పామును భలే పట్టేశాడే.. సింపుల్గా ధైర్యంగా ఇట్టే పట్టేసుకున్నాడు

**డోర్నకల్ అక్టోబర్11 ప్రజా జ్యోతి**



వాతావరణంలో ఏమాత్రం మార్పు వచ్చినా వెంటనే పాములు దర్శనమిస్తుంటాయి. వాతావరణం వేడెక్కినా, చల్లబడినా ఎక్కడెక్కడో నక్కిన పాములు సైతం బయటకు వచ్చేస్తాయి. అడవుల్లో ఉండాల్సిన పాములు జనావాసల్లోకి వస్తే ఏమన్న ఉంటుందా.? భయంతో ప్రజలు పరుగులు పెట్టే పరిస్థితి. మహబూబాబాద్ జిల్లా మండలం డోర్నకల్ మండలం వెన్నారం గ్రామంలోరాయలరాంబాబు నాటు కోళ్ల ఫారంలో నాగుపాము దర్శనమిచ్చింది దాన్ని గ్రహించిన కోళ్ల ఫామ్ యజమాని పాములు పట్టే భానుతు మురళి కి చేరవాణిలో మాట్లాడి రమ్మని చెప్పగా మురళి అక్కడికి చేరుకొని సింపుల్గా ధైర్యంగా వాటిని ఇట్టే పట్టేసుకుంటారు.వీళ్లు పాములను పట్టుకునే సమయంలో చూపించే ధైర్యం వావ్ అనిపించేలా అబ్బురపరిచింది. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూపాములకి పగ పతికారాలు ఉండవని పాములకి మెదడు లేదు కాబట్టి జ్ఞాపకశక్తి ఉండదని వారు పేర్కొన్నారు. ఇప్పటికీ 2వేల పాములని పట్టి అడవికి వదిలానని తెలియజేశారు. పాము పడిగ విప్పింది అంటే కరుస్తది అని కాదు నా జోలికి నువ్వు రాకు నీ జోలికి నేను రాను వేడుకున్నట్టు అని పేర్కొన్నారు.ఇలాంటి ధైర్యసాహసాలు అవగాహన ఉంటే మాత్రమే చేయాలని లేకపోతే ప్రాణాలకి ప్రమాదం ఉంటదని వారు చెప్పారు.

# జనగామ జిల్లా కేంద్రంలో ఘనంగా "జనగామ జిల్లా 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు"

**-జనగామ ఉద్యమకారులపై కేసులను ఏంటనే ఎత్తివేయాలని డిమాండ్..**

**-జనగామ అభివృద్ధికోసం మరోపోరటం..**

**-జనగామ జిల్లా స్ఫూర్తి స్థూపం నిర్మాణం ,జనగామ ఉద్యమ చరిత్ర పుస్తకం కోసం ఏకగ్రీవ తీర్మానం..**

**జనగామ అక్టోబర్ 11( ప్రజా జ్యోతి ):-**




జనగామ జిల్లా 9వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు అధ్యక్షతన ఉద్యమ స్ఫూర్తి స్థూపం వద్ద జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా జిల్లా ఆవిర్భావ వేడుకలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యమకారులు, నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కవులు కళాకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉద్యమకారులు మాట్లాడుతూ జిల్లా ఏర్పటు కోసం ఉద్యమకారులు ఎన్నో త్యాగాలు, నిర్బంధాలు ఎదుర్కుంటూ ఉద్యమం చేశారని, జిల్లా ఏర్పడితే జనగామ అభివృద్ధి చెంది ఇక్కడి యువత భవిష్యత్తు బాగుపడుతుందని జిల్లా సాధిస్తే ఇక్కడి నాయకులు జనగామ అభివృద్ధిని పట్టించుకోలేదని, జనగామ అంటేనే పోరాటం, జనగామ అంటేనే ధిక్కారం అని ఇక్కడ మెడికల్ కాలేజి, నర్సింగ్ కాలేజి కూడా జేఏసీ పొరటంతోనే సాదించుకుందని తెలిపారు. రాబోవు కాలంలో జనగామ అభివృద్ధి కోసం జనగామ జేఏసీ ఆద్వర్యంలో పెద్ద పోరాటం చేస్తుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు, తెరాస నాయకులు ధర్మపురి శ్రీనివాస్, సిపిఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి, బూడిద గోపి, చరిత్ర పరిశోధకులు రెడ్డి రత్నాకర్ రెడ్డి, జరసం కవులు %+%. కృష్ణ, పెట్లోజు సోమేశ్వర చారి, కాంగ్రెస్ నాయకులు జక్కుల వేణుమాధవ్, టీడీపీ నాయకులు బైరు బాబు, ఎంఆర్పీస్ రాష్ట్ర నాయకులు రాగల్ల ఉపేందర్, ఎం స్ పి జిల్లా కార్యదర్శి కిషోర్, జేఏసీ నాయకులు తుంగ కౌశిక్, అబ్బాస్, మీసాల వెంకన్న, ఆసర్ల సుభాష్, ప్రభాకర్, యేతెందర్ స్వామి, బోట్ల సాయి, నోముల శ్రావణ్, జోగు ప్రకాష్, రంగు ప్రవీణ్, జయాల అరుణ్, సన్నీ, నరేష్ తదితరులు పాల్గొన్నారు..

# చెరువులో నిర్మాణం.. అధికారుల అలసత్వం...

**-హద్దులు చూడకుండా అనుమతులు..**

**-అధికారుల చేతివాటం అంటూ ఆరోపణలు..**

**ఆత్మకూరు, అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి):**



అనుమతి ఇచ్చుడు వారి వంతే.. నోటీసులు ఇచ్చి నిర్మాణం నిలిపి వేయటం వారి వంతే.. చెరువులో నిర్మాణం జరుగుతున్నా అధికారులు చూసి చూడనట్లు ఊరుకున్నారు. తీరా మూడు అంతస్తుల స్లాపులు పూర్తి అయిన తరువాత నోటీసులు ఇచ్చి నిర్మాణాన్ని నిలిపిన సంఘటన ఆత్మకూరు మండలం హౌస్ బూజుర్గ్ గ్రామ పంచాయితీ పరిధిలో కటాక్షపూర్ పెద్ద చెరువు ఆనుకొని అధికారులు ఓ ఇంటి నిర్మాణానికి అనుమతి ఇచ్చారు. కేవలం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ చూసి అనుమతులు ఇచ్చారు. హద్దుల్లో ఎవరు ఉన్నారు.. నిర్మాణానికి రెండు వైపులా చెరువును హద్దులుగా కలిగి ఉన్న విషయాన్నీ అధికారులు చూడలేదు. కనీసం ఫీల్డ్ ఎంక్వయిరీ చేయకుండా అనుమతులు ఇచ్చారు. అనుమతులు ఇవ్వటానికి అధికారుల చేతి వాటం పని చేసిందని సర్వత్రా విమర్శలు వినిపిస్తుంది. తీరా ఆ నిర్మాణం చెరువు మత్తడికి దగ్గరగా అని తెలియగానే నోటీసులు ఇచ్చి నిర్మాణాన్ని నిలిపివేశారు. సదరు ఇంటి యజమాని మూడు అంతస్తులు నిర్మిస్తున్న చూసి చూడకుండా కళ్ళు మూసుకున్న అధికారుల నోటీసులతో నిర్మాణం ఆగిపోయింది.ఎంపీడీఓ వివరణ కోరగా.. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఆధారంగా అనుమతి ఇచ్చాము. ఇంటి యజమాని నిర్మాణానికి ముందు స్థల పరిశీలన చేయలేదు.ఎఫ్టీఎల్, బఫర్ జోన్ మార్కింగ్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. గ్రామ పంచాయితి పరిధిలో అనుమతి ఇచ్చినట్లు చెప్పారు. ఎన్ని ఫ్లోర్స్ పర్మిషన్ ఇచ్చారనేది అనేది తనకు తెలియదన్నారు. అధికారుల చేతివటం చూపెట్టినట్లు పలువురు అధికారుల చేతులు తడిపినట్లు గ్రామస్తులు చర్చించుకున్నట్లు సమాచారం.

# మంత్రి సీతక్కను కలిసిన టీఎన్జీఓస్ యూనియన్ నాయకులు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి):**

ములుగు జిల్లా కేంద్రంలోని ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టిఎన్జీఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పోలు రాజు ఆధ్వర్యంలో శుక్రవారం పంచాయతీ రాజ్ శాఖ,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్కను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు దసరా శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు ఉద్యోగుల అన్ని సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఉద్యోగులకు రావలసిన 4 డిఏలను దసరా కానుకగా ప్రకటించాలని కోరారు. మంత్రి సీతక్క స్పందించి త్వరలోనే ఉద్యోగుల అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు సిటి యూనిట్ అధ్యక్షుడు కె. యుగంధర్ రెడ్డి, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత,గడ్డం రమాదేవి,రాంగోపాల్ తదితరులున్నారు.

# గుండె పోటుతో బిఆర్ఎస్ నాయకుని మృతి

**-బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు**

**ఆత్మకూరు, అక్టోబర్ 11, (ప్రజా జ్యోతి):**



గుండె పోటుతో బిఆర్ఎస్ నాయకుడు లకిడే రాజమల్లాజీ (55) మృతి చెందాడు. గురువారం సద్దుల బతుకమ్మ వేడుకల నుండి ఇంటికి రాగానే ఒక్కసారిగా గుండె పోటు రావటంతో కుప్ప కూలి పోయాడు. చిన్నా, పెద్దా, తేడా లేకుండా అందరితో కలుపుగోలుగా ఉంటూ, ఎవరి మనసు నొప్పించకుండా మాట్లాడుతూ, ఏ పార్టీలో పని చేసినా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే మంచి మనసున్న మనిషి, సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు లకిడే రాజమల్లాజీ మృతి పార్టీకి తీరని లోటని నాయకులు వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. ఆకస్మిక మరణాన్ని గ్రామప్రజలు తట్టుకోలేక పోతున్నారు, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ అతని కుటుంబానికి తీవ్ర సానుభూతిని తెలిపారు.

# ఎల్లారెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శిపై దాడి

**- పోలీస్ స్టేషన్ లో పిర్యాదు...**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ పై అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గురువారం దాడి చేశారు.ఈ క్రమంలో గ్రామ కార్యదర్శి రమేష్ వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం సదురు వ్యక్తులపై పిర్యాదు చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఏర్పాట్లు చేపట్టారు. ఏర్పాట్లలో భాగంగా బతుకమ్మ ఆట స్థలం వద్ద డిజే ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో కొంత సేపటికి డిజే పని చేయకపోవడంతో మద్యం మత్తులో ఉన్న కొంపెల్లి దేవేందర్ రెడ్డి, బోయిని సుధాకర్ లు కార్యదర్శిపై దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.